సీఎం జగనన్న పాలన భేష్

ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరులోని జిల్లా కార్యాలయంలో తొలుత పార్టీ జెండాను జిల్లా అధ్యక్షులు నాని ఆవిష్కరించారు. అనంతరం దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగులకు వీల్‌చైర్లు, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే నాని చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ ఆనాడు దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్సులు, ఫీజు పథకం, సున్నా వడ్డీ రుణాల వంటివాటితో పేదల జీవితాల్లో కొండంత భరోసా వచ్చిందనీ, ఆయన మరణం అనంతరం ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహల్లోకి వెళ్లిపోయారని తెలిపారు. అవినీతి అక్రమాలతో పేదల సంక్షేమానికి ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వకుండా చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని యాభై ఏళ్ల వెనక్కి తెచ్చారని ఎమ్మెల్యే నాని విమర్శించారు. 2011 మార్చి 12న ఇడుపులపాయలో వైఎస్సార్ సీపీని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్థాపించారని చెప్పారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, కష్టాలను, కుట్రలను, నీచమైన రాజకీయాలను ఎదుర్కొంటూ మొక్కవోని ధైర్యంతో ప్రజా సంకల్ప పాదయాత్రతో పేదలకు భరోసా ఇచ్చారని తెలిపారు. అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సంక్షేమ పాలన రుచి చూపించారని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన సీఎం జగనన్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తూ ప్రజల్లో అభిమానాన్ని, విశ్వాసాన్ని పెంచుకున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల రణరంగంలో ప్రజలంతా సీఎం జగనన్న పక్షాన నిలబడి మరోసారి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ నెరుసు చిరంజీవి, వైఎస్ ఛైర్మన్ కంచన రామకృష్ణ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మంచెం మైబాబు, మాజీ మంత్రి మరడాని రంగారావు, మహిళా నాయకురాలు నున్న స్వాతిశ్రీదేవి, ఏఎంసీ డైరెక్టర్లు మేతర సురేష్, జక్కుల బెనర్జీ, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, నీతా జైన్ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్, నగర అధ్యక్షులు బొద్దాని



శ్రీపర్రులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



ప్రత్తికోళ్లలంకలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కొల్లేరు నాయకులు



శ్రీపర్రులో జరిగిన అవిర్భావ దినోత్సవానికి హాజరైన మహిళలు

కొల్లేరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అవిర్భావ దినోత్సవం

ఏలూరు రూరల్: ఏలూరు మండలం కొల్లేరు గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీపర్రులో సర్పంచ్ సైదు భాగ్యలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యురాలు మండల సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, వడ్డికార్పొరేషన్ ఛైర్మన్ సైదు గాయత్రి సంతోషిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. రాష్ట్ర అభ్యున్నత కోసం వైఎస్సార్ సీపీ చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెన్మత్స శ్రీనివాసరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు మండల కొండలరావు, పల్లెం ప్రసాద్, ముంగర సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పైడచింతపాడు, ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక తదితర కొల్లేరు గ్రామాల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో ఎంపీపీ శ్రీనివాసరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగువర్గాల అభ్యున్నతి కోసం వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీకి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాపనయ్య, ఘంటసాల మహాలక్ష్మీరాజు, బలే సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి జగన్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రజా సంకల్ప యాత్రలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి,న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తన మాట నిలబెట్టుకున్నారని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గెడ్డం సుధీర్ తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ టీఎఫ్ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయడమే కాకుండా దేశంలో మరే ఇతర రాష్ట్రంలో చేయని విధంగా మన బడి నాడు – నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, అమ్మ ఒడివంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 21 నుంచి రాగి జావను అందించడానికి ఏర్పాటు చేశారన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి జీవితాలు బాగు చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నారన్నారు. 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ట్యాబ్‌లు ఇవ్వడమే కాకుండా దానిలో బైజూస్ కంటెంట్‌ని ఇన్‌స్టాల్ చేసి విద్యార్థులకు డిజిటల్ విద్య అందిస్తున్నారన్నారు.

క్లుప్తంగా

పౌష్టికాహారం అందజేత



కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి పౌష్టికాహారం అందిస్తున్న సభ్యులు

ఏలూరు రూరల్: యువత సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని రివర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కాటూరు సుధాకర్ అన్నారు. ఆదివారం ట్రస్ట్ సభ్యులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు గొల్లాయిగూడెం ఏటిగట్టు పరిసరాల్లో నివసిస్తున్న పేద యానాదుల కుటుంబాలను సందర్శించారు. వీరిలో అధిక సంతానం కలిగి ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రెండు కుటుంబాలను గుర్తించారు. సోములమ్మ, రాములమ్మ అనే మహిళలు ఒక్కొక్కరూ ఆరు నుంచి ఏడుగురు సంతానం కలిగి ఉండడాన్ని గమనించి వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గురించి వివరించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఒప్పించి మహిళలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించారు. అనంతరం వారికి పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్ద వెంకట్రావు, పద్మావతి, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిరేవులో వైద్య శిబిరం



వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రజలందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కుమ్మరి రేవులో పేదల కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన రవి మాట్లాడుతూ సీపీఎం పేదల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూనే ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ ఈడుపుగంటి ఠాగూర్ ప్రసాద్, డాక్టర్ జీసీవీ రాధాకృష్ణ, డాక్టర్ ప్రసాద్ నాయక్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర శాఖ నాయకులు పీ. కిషోర్, బీ. జగన్నాథరావు, కే. రామాంజనేయులు, వీవీఎన్ ప్రసాద్, చిట్టా కళావతి, ఎస్. రాణి తదితరులు పాల్గొన్నారు.

ఒంటి పూట బడుల షెడ్యూల్ విడుదల చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వేసవి కాలంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే ఒంటిపూట బడుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డెమొక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు కోరారు. ఆదివారం స్థానిక డెమొక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వి.గంగాధర రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కోసం అంగీకారం తెలిపిన ఉపాధ్యాయులకు వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించి నియామక పత్రాలు ఇవ్వాలని కోరారు. అలాగే పాఠశాలలకు పెండింగ్ గ్రాంటులు వెంటనే విడుదల చేయాలని, ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఎస్‌ఎస్సీ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. ఉదయ భాస్కర్, రాష్ట్ర గౌరవ సలహాదారు మరడాని అచ్యుత రావు, మండలాల అధ్యక్షులు ఎస్. రాంబాబు, ఎస్. అబిద్, బీ. మోహన రావు, చేబ్రోలు పెద్దిరాజు, ఆర్. శేఖర్ బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. వెంకటేశ్వర రావు



మట్టి కుండలు కొనుగోలు చేస్తున్న మహిళలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మట్టి కుండలు





పేదోడి ఫ్రిజ్... రెడీ

ఎండాకాలం రాగానే సామాన్య, మధ్య తరగతులవారికి ముందుగా గుర్తుకు వచ్చేది చల్లదనాన్ని ఇచ్చే మట్టి కుండలు. ఎందుకంటే కరోనా తరువాత ఫ్రిజ్‌లో నీళ్ల కన్నా మట్టి కుండలో నీరే మేలని మట్టి కుండల కొనుగోలుకు మక్కువ చూపిస్తున్నారు. రూ.150ల నుంచి రూ.500ల వరకు సైజుల వారీగా మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వినియోగదారుల అవసరానికి తగ్గట్టు వీటిని తయారీదారులు డిజైన్లుగా తయారు చేస్తున్నారు. ఏలూరు ఎస్ఆర్‌పేటలోని అమ్మకానికి సిద్ధంగా ఉన్న సామాన్యుడి ఫ్రిజ్‌ల ఫొటోలను సాక్షి కెమెరా క్లిక్ మనిపించి

– ఏలూరు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	22	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	54
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	50
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	10-12
బెండకాయలు	52	కంద	40
పచ్చిమిర్చి	38	బీట్‌రూట్	36
కాకర కాయలు	40-44	కీరా దోస	36
బీరకాయలు	48	ఫ్రెంచ్‌బీన్స్	90
బీరకాయలు (పందిరి)	58	అల్లం	70
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	30	పాలకూర	10
దొండకాయలు	48	చుక్కకూర	10
బంగాళదుంపలు	18	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	30-40	బఠాణి	60
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	22
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	40
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	23

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	13
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	20
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	16
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	25
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	22
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు - తిరుపతి	16.00	4830	33

పుస్తక పఠనంతో ఎన్నో లాభాలు



భీమడోలులో సామూహిక పుస్తక పఠనంలో పాల్గొన్న చిన్నారులు

భీమడోలు : భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో చదవడం మాకిష్టం కార్యక్రమం ఆదివారం జరిగింది. భీమడోలు శాఖా గ్రంథాలయంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు సామూహిక పుస్తక పఠనంలో పాల్గొని ఎంపిక చేసుకున్న పుస్తకాలను చదివారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో నీతి కథలు, చదువులో రాణించేందుకు సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చిన్నారులకు గ్రంథపాలకులు వివరించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞాపక శక్తి పెరుగుతుందని, ఉన్నత స్థితికి చేరుకునేందుకు పుస్తకమే చక్కని సోపానమని అన్నారు. పలు స్ఫూర్తిదాయక కథలను చిన్నారులకు వివరించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు సత్యవోలులో చిన్న అశ్రమ్మతల్లి జాతర

పెదపాడు: మండలంలోని సత్యవోలులో ఈనెల 14న చిన్న అశ్రమ్మతల్లి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఘంటా వారి ఆడపడుచు ఇంటి ఇలవేల్పు అయిన ఆశ్రమ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అమ్మవారిని కొలిచే భక్తులు బోనాలు సమర్పిస్తారని చెప్పారు. అనంతరం భారీ ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని మొక్కుబడులు చెల్లిస్తారన్నారు. ఆరోజు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశామని, భక్తులు జాతర మహోత్సవంలో పాల్గొనాలని కోరారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయండి

పెదవేగి : ఎస్సీ వర్గీకరణ పట్ల బీజేపీ ప్రభుత్వం చేస్తున్న నమ్మక ద్రోహంపై ఈనెల 27, 28 తేదీల్లో ధర్మశంఖారావం పేరుతో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దెందులూరు నియోజకవర్గ ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెదవేగి మండలంలో చలో ఢిల్లీ కరపత్రాలను నేతలు ఆదివారం ఆవిష్కరించారు. జాతి ఐక్యతకు కలసికట్టుగా పోరాడి, అన్యాయానికి గురవుతున్న మాదిగ బిడ్డల అభ్యున్నతికి పాటుపడాలని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగాల శేఖర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దాల తిరుపతిరావు, ఇతర నాయకులు కొత్తపల్లి మురళి, జొన్నకూటి జాన్, మద్దాల మికాయేలు, యర్రా రఘు, చొదిమెళ్ల ప్రసాద్, యర్రా ఆనంద్, అబ్బదాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నేతలు

క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీని బలోపేతం చేయాలి

భీమడోలు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సూచించారు. పూళ్లలోని శ్రీగణపతి వర్తక కల్యాణమండపం వద్ద ఆదివారం పూళ్ల, ఎంఎంపురం, కోడూరుపాడు, దుద్దేపూడి గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై వారికి దిశానిర్దేశం చేసారు. తొలుత వైఎస్సార్ సీపీ 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వాసుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆత్మీయ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయం, వలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసి అర్హుల చెంతకే సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రజలందరి నమ్మకాన్ని చూరగొన్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎవరైనా అర్హులకు పథకాలు అందకపోయినా వారిని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్హత గల ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల లక్ష్యమన్నారు. పార్టీలో ఈ వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందని, పార్టీ కార్యక్రమాలు వారి భాగస్వామ్యంలో జరుగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు సచివాలయా కన్వీనర్లు, గృహసారథులు ఐక్యతతో ఉండి బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో , ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, పూళ్ల, కురెళ్లగూడెం, కోడూరుపాడు, దుద్దేపూడి సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, గుడివాడ నాగగౌతమి, సీతారామాంజనేయులు, మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు, జగన్ సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగ, రాష్ట్రకార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఎంపీటీసీ సభ్యులు బొల్లారపు జ్ఞానరమ్య పవన్, గొండు కృష్ణ చైతన్య, గంటా శ్రీనివాసరావు, పొల్నాటి శ్రీను, ఏఎంసీ ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకటకృష్ణారావు, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి హరిబ్రహ్మానాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూళ్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు